# ప్రజల మాట ప్రగతి బాట

# సిద్దిపేట నియోజకవర్గం


చిన్నకోడూరు : అల్లీపూర్‌లో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డికి అందజేస్తున్న ఎస్సీ సంఘం సభ్యులు


చిన్నకోడూరు: అల్లీపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి


సిద్దిపేట రూరల్ : బచ్చాయపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు

## హరీశ్‌రావుకే మా ఓటు

- నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు
- లక్షన్నర మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న నేతలు

నియోజకవర్గంలో మంగళ వారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామం ఇబ్రహీంపూర్ గ్రామస్తులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతు ప్రకటించారు. మంత్రికే మా మద్దతు అంటూ పలు కుల సంఘాల సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రజాప్రతినిధులకు అందజేస్తున్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని బచ్చాయపల్లి, పెద్దలింగారెడ్డిపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏకగ్రీవంగా కారుకే ఓటేస్తామని మద్దతు తెలిపిన బచ్చాయపల్లి, పెద్దలింగారెడ్డిపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లోని వివిధ కులసంఘాల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నకోడూరు మండలంలోని అల్లీపూర్, కిష్టాపూర్, రామంచ గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అల్లీపూర్‌లో ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, శాలివాహన సంఘం, రెడ్డి సంఘం, మాల సంఘం, ఎస్సీ సంఘం, కిష్టాపూర్‌లో రెండు సంఘాలు, చెల్కలపల్లిలో ఒక సంఘం మంత్రి హరీశ్‌రావుకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు అందజేసినట్లు తెలిపారు. -నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 14


నంగునూరు : బద్దిపడగలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


సిద్దిపేట: పట్టణంలోని 31,32 వార్డుల్లో..


సిద్దిపేట టౌన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న వార్డు అధ్యక్షుడు వెంకటాచారి


సిద్దిపేట కమాన్ : సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు


సిద్దిపేట కమాన్ : బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మ వేణుకు గులాబీ కండువా కప్పుతున్న సంపత్‌రెడ్డి


నారాయణరావుపేట: ఇబ్రహీంపూర్‌లో ఏకగ్రీవ తీర్మానపత్రం ప్రజాప్రతినిధులకు అందజేస్తున్న గ్రామస్తులు


సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో హాజరైన జనం

## చిల్డ్రన్ పార్కు విషయంలో కాంగ్రెస్ ఆరోపణలు అవాస్తవం

**-బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి**



సిద్దిపేట, నవంబర్ 14 : సిద్దిపేట చిల్డ్రన్ పార్కు విషయంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతల తీరును ఖండించారు. సిద్దిపేట చిల్డ్రన్ పార్కు కబ్జాకు గురైనట్లు తాము పత్రికలో చూశామని, ఇందులో బీఆర్‌ఎస్ నేతలు, మున్సిపల్ చైర్‌పర్సన్, తన హస్తం ఉందని కొందరు కాంగ్రెస్ నేతలు పని గట్టుకొని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ గెలుపును జీర్ణించుకోలేక ఇలాంటి నిరాధార విమర్శలు చేయడం కాంగ్రెస్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. చిల్డ్రన్ పార్కు విషయంలో ఎవరూ అక్రమాలకు పాల్పడిన, వారి వెనక ఎంతటి వారున్న ఉపేక్షించేది లేదని, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. బీఆర్‌ఎస్‌పై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజాఆశీర్వాదంతో మంత్రి హరీశ్‌రావు లక్షన్నర మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## 'రాష్ట్రంలో రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే'

నంగునూరు, నవంబర్ 14: రాష్ట్రంలో మూడోసారి రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నంగునూరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ఆయిల్‌పామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు వేముల వెంకట్‌రెడ్డి, పురేందర్, రాగుల సారయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దువ్వల మల్లయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కే ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు.

నంగునూరు, నవంబర్ 14 : బీఆర్‌ఎస్‌కే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్) సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చేర్యాల రాజు, నర్సింహులు, రాజేశ్, కిష్టయ్య, రాజనర్సు, కిషన్, రవీందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో రెఫరీలుగా రామ్‌నర్సయ్య, హరికిషన్

సిద్దిపేట కమాన్, నవంబర్ 14 : మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జరుగుతున్న 33వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ గుడికందుల పాఠశాల, జడ్పీహెచ్‌ఎస్ ఐనాపూర్‌లో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న హరికిషన్, రామ్‌నర్సయ్య రాష్ట్రస్థాయి ఖోఖో రెఫరీలుగా ఎంపికైనట్లు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిగౌడ్ తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు జరిగే టోర్నమెంట్‌లో విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

- సీనియర్ కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో అసమ్మతి నేతల సమావేశం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ సభను అడ్డుకునే ప్రయత్నం

సిద్దిపేట, నవంబర్ 14 : సిద్దిపేట కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు రాజుకున్నాయి. ఇప్పటికే సిద్దిపేటలో మూడు గ్రూపులు ఆరువర్గాలుగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న పూజల హరికృష్ణకు నేతలు సహకరించడం లేదన్నది పార్టీలో టాక్ వినిపిస్తున్నది. ఈ నేపథ్యంలో టికెట్ ఆశించిన భంగపడిన నేతలు మూకుమ్మడిగా సమావేశం కావడం చర్చనీయాశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ తమకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ సీనియర్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంట్లో సమావేశమయ్యారు. ఈ నెల 23న సిద్దిపేటలో జరిగే రేవంత్ ప్రచార సభను అడ్డుకోవాలనే ప్రయత్నాల్లో వారు ఉన్నట్లు సమాచారం. సమావేశంలో పాల్గొన్న నాయకులు పార్టీని వీడలా..లేదా పార్టీలోనే ఉండి తమ గళాన్ని వినిపించాలా సమాలోచనలు చేసినట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**CHANGE OF NAME**

★ I, Munigela Sangameshwar, S/o. Munigela Sudarshan, R/o. H.No. 13-34/2, Thirumalapur Road, Near Sanskar School, Shankarampet- A, Shankarampet (A) (M), Medak Dt., In my SSC Memo K126871 (Roll No. 0497547), my name mentioned as M. Sangameswer, S/o. Sudarshan. Correct name is **Munigela Sangameshwar**
NT-320551

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.